క్లుప్తంగా

అల్లీపూర్‌ను మండలంగా ఏర్పాటు చేస్తాం



జీవన్‌రెడ్డిని కలిసిన గ్రామ నాయకులు

రాయికల్: మండలంలోని అల్లీపూర్ గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన నాయకులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసి అల్లీపూర్ మండలం ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. మండలంగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, ఇప్పటికే రెవెన్యూ అధికారులు నివేదికలు తయారుచేస్తున్నారని గుర్తుచేశారు. కార్యక్రమంలో నాయకులు అత్తినేని గంగారెడ్డి, రమేశ్, రాజన్న, వెంకటేశ్, శ్రీను, సాయి, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

నృసింహుడిని దర్శించుకున్న డీఎస్పీ



డీఎస్పీకి స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలు అందిస్తున్న అధికారులు

ధర్మపురి: ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహస్వామిని జగిత్యాల డీఎస్పీ రఘుచంద్ర స్వామివార్లను బుధవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ అలువాలు శ్రీనివాస్ స్వామివారి శేషవస్త్రం, చిత్ర పటం, ప్రసాదాలను అందజేసారు. కార్యక్రమంలో ఎస్సైలు ఉమాసాగర్, సతీష్‌కుమార్ ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులున్నారు.

బల్దియాలో ఓవర్‌లోడ్ సమస్యను నివారిస్తాం



డీటీఆర్‌ను ప్రారంభిస్తున్న ఏఈ నవీన్

రాయికల్: బల్దియాలో అదనపు ఓవర్‌లోడ్ సమస్యను నివారించేందుకు డీటీఆర్‌ను ప్రారంభించామని ట్రాన్స్‌కో ఏఈ తుమ్మల నవీన్ తెలిపారు. బుధవారం రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన రెండు 100 కేవీఏ డీటీఆర్‌లను ప్రారంభించి మాట్లాడారు. రాయికల్ పట్టణంలో ఓవర్‌లోడ్ సమస్యను పరిష్కరించేందుకు డీటీఆర్‌లు ఎంతో సహాయపడతాయన్నారు. అదనపు లోడ్‌ను తగ్గించడంతో పాటు, పట్టణంలో విద్యుత్ సరఫరాను మెరుగుపరుస్తామన్నారు. కార్యక్రమంలో సబ్ ఇంజినీర్ సంతోష్ పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు భిక్ష



స్వాములకు భిక్ష వడ్డిస్తున్న మహబూబ్ ఖాన్

మల్లాపూర్: మతసామరస్యానికి ప్రతీకగా నిలిచాడు .. ముస్లిం నాయకుడు, వీడీసీ చైర్మన్ ఎండీ.మహబూబ్‌ఖాన్. మండలంలోని మొగిలిపేటలో బుధవారం ఆయన ఇంటిలో అయ్యప్ప స్వాములకు భిక్ష పెట్టారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అయ్యప్పకు చక్కెరాభిషేకం



చక్కెరతో మూల విరాట్‌కు అభిషేకం

మెట్‌పల్లి: పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా దీక్షాపరులు చక్కెరాభిషేకం చేశారు. ముందుగా పలు పూజలు జరిపి ఆ తర్వాత చక్కెరతో అభిషేకం నిర్వహించారు. ఇందులో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం



మల్యాల: మండల కేంద్రంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్పక్షేత్రం ఆలయ 8వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరట్టు ఉత్సవం, ఊరేగింపు నిర్వహించారు. మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలు,పడిపూజ నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. పాల్గొన్నారు.

ఇస్కాన్‌లో పుష్పాభిషేకం



మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ శివారులోని ఇస్కాన్ మందిరంలో విశేష పూజలు జరిగాయి.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంగళవారం అర్ధరాత్రి వరకు ఆలయంలో పూజలు నిర్వహించారు.రాధాకృష్ణులకు వివిధ రకాల పుష్పాలతో అభిషేకం చేశారు.సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.నరహరి ప్రభూజీ ప్రవచనమిచ్చారు.పెద్ద ఎత్తున్న తరలివచ్చిన భక్తులతో ఆలయమంతా భగవన్నామ సంకీర్తనలతో మారుమోగింది.

అయ్యప్పస్వామికి లక్ష పుష్పార్చన



కోరుట్ల: పట్టణంలోని అయ్యప్ప గుట్టపై ఉన్న అయ్యప్ప ఆలయంలో బుదవారం లక్ష పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి మూల విరాట్టుకు ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం పుష్ప యాగం చేశారు.భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో లక్ష పుష్పార్చన శాశ్వత దాతలు చింత లక్ష్మీనారాయణ–లావణ్య, బుడిగె గంగా సుమన్–అర్చన, శాశ్వత అన్న దాతలు ముక్కెర చంద్ర శేఖర్–లత, అర్చకులు పాలెపు రాము శర్మ, తదితరులు పాల్గొన్నారు.

బోర్నపెల్లి వంతెనకు మోక్షమెప్పుడో..?

- ఇబ్బందుల్లో గిరిజనులు
- కలగానే బ్రిడ్జి నిర్మాణ పనులు
- సీఎం స్పందిస్తేనే నిధులు



జగన్నాథ్‌పూర్–బోర్నపెల్లి గ్రామాల మధ్య వాగుపై బ్రిడ్జి నిర్మించే స్థలం

రాయికల్: మండలంలోని జగన్నాథ్‌పూర్–బోర్నపెల్లి గ్రామాల మధ్య ఉన్న పెద్ద వాగుపై వంతెన నిర్మాణానికి మోక్షమెప్పుడోనని గిరిజనులు ఎదురు చూస్తున్నారు. మావోయిస్టు ప్రభావిత గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఐఏపీ (ఇంటిగ్రేటెడ్ యాక్షన్ ప్లాన్) ద్వారా జగన్నాథ్‌పూర్–బోర్నపెల్లి గ్రామాల మధ్య పెద్ద వాగుపై వంతెన నిర్మాణానికి 2012–2013లో రూ.కోటి నిధులు మంజూరు చేసినా ఇప్పటి వరకు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. వాగుపై వంతెన నిర్మాణం రూ.కోటితో పూర్తి కాదని నిధులు పెంచాలని నిపుణులు సూచించారు. పలుమార్లు బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్ నుంచి చీఫ్ ఇంజినీర్ బృందం పర్యటించి వంతెన నిర్మాణానికి నివేదికలు తయారు చేసింది. రూ. కోటితో వంతెన నిర్మాణం మొదలు పెడితే తక్కువ ఎత్తులో నిర్మించాల్సి వస్తుందని తేల్చారు. వర్షాకాలంలో గోదావరి ప్రవాహం ఎక్కువగా ఉండటం వల్ల తక్కువ ఎత్తులో వంతెన నిర్మిస్తే ప్రయోజనం ఉండదని అధికారులు నివేదిక ఇవ్వడంతో సదరు నిధులు నిలిపివేశారు. ప్రతీ ఏటా వంతెన నిర్మాణానికి నిధులు పెంచాలని ప్రతిపాదనలు పంపినా నిధులు మంజూరు కావడం లేదు. ఈ పెద్ద వాగులో వర్షాకాలంలో వాగు దాటుతూ పలు ప్రమాదాలకు గురవుతున్నారు. చాలా మంది గిరిజనులు గల్లంతు కాగా, పలువురు మృత్యువాత పడ్డారు. వంతెనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ఇప్పటికైనా నిధులు మంజూరు చేయించి వంతెన నిర్మాణం పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలి



జగన్నాథపూర్–బోర్నపల్లి గ్రామాల మధ్యనున్న వాగుపై వంతెన నిర్మాణం చేపడితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ముఖ్యంగా రాయికల్‌కు రావాలంటే మల్లాపూర్ మండలం వీవీరావుపేట నుంచి గిరిజనులు రావాల్సి ఉంటుంది. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే గిరిజనులకు ఉపయోగకరంగా ఉంటుంది.

– బోడుగం మోహన్‌రెడ్డి, రాయికల్

సీఎం దృష్టికి తీసుకెళ్లా



బోర్నపల్లి–జగన్నాథపూర్ గ్రామాల మధ్యనున్న వంతెన నిర్మాణంకోసం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి ఇటీవల తీసుకెళ్లాను. వంతెన నిర్మాణానికి సీఎం సానుకూలంగా స్పందించడంతో మరికొద్ది రోజుల్లో ప్రతిపాదనలు పంపిస్తాం. నిధులు మంజూరు కాగానే వంతెన నిర్మాణం ప్రారంభిస్తాం.

– సంజయ్‌కుమార్, ఎమ్మెల్యే



బుగ్గారం: గ్రామాల మధ్యన రాకపోకలకు రూ.కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వాలు రోడ్లు వేస్తుంటే వాహనదారుల నిర్లక్ష్యంతో అవి ధ్వంసమవుతున్నాయి. గంగాపూర్ నుంచి నందిపల్లె వెళ్లే రహదారిపై ఇష్టారీతిన కేజీవీల్స్ నడిపిస్తుండడంతో ఇటీవల వేసిన రహదారి మొత్తం ధ్వంసమవుతోంది. కేజీవీల్స్‌కు పట్టీలు అమర్చి నడిపిస్తే రోడ్లు చెడిపోకుండా కాపాడొచ్చు. కానీ వాహనదారుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వంతో రహదారులు నిర్మించిన ఏడాది కాలంలోనే నాశనమవుతున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
ఎం.శ్రీధర్‌రెడ్డి, ఎస్సై, బుగ్గారం, సెల్ నంబర్: 8712656829

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

అర్బన్ పార్క్ పనులు త్వరలో పూర్తి



అంబారిపేట అర్బన్ పార్క్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్, అధికారులు

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాలరూరల్: జగిత్యాల పట్టణవాసులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకే అర్బన్ పార్క్ నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. బుధవారం అంబారిపేటలోని అర్బన్‌పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించి మాట్లాడారు. అంబారిపేటలోని అడవిలో చేపట్టిన అర్బన్ పార్క్ నిర్మాణం త్వరలో పూర్తవుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి రవిప్రసాద్, మున్సిపల్ చైర్మన్లు అడువాల జ్యోతి, మోర హన్మండ్లు, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్లు, ఎఫ్ఆర్వో పద్మారావు, డీఆర్వో శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువ

జగిత్యాల: నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం పలు బాలసదనం విద్యార్థినులు జిల్లా శాఖల అధికారులు, మున్సిపల్ చైర్మన్‌తో సహా ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, జిల్లా సంక్షేమాధికారి నరేశ్, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జగిత్యాలరూరల్: జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట గ్రామపంచాయతీ పరిధిలోని పెర్కపల్లిని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని బుధవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌లకు గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

రాయికల్: పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మన్ మోర హన్మండ్లు, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌ను కలిసిన మేరు సంఘం కార్యవర్గం



నూతన కమిటీని అభినందిస్తున్న ప్రభుత్వ విప్

ధర్మపురి: ఇటీవల ఎన్నికైన మేరు సంఘం నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడు రాపర్తి మహేందర్, కార్యవర్గ సభ్యులను విప్ సన్మానించారు.

ఎల్లమ్మ ఆలయానికి విరాళం



విరాళం అందిస్తున్న పుండరీకం

మల్లాపూర్: మండలంలోని కొత్తదాంరాజుపల్లిలో శ్రీ ఎల్లమ్మ ఆలయ అభివృద్ధి కోసం సీనియర్ నాయకుడు నవాతే పుండరీకం బుధవారం రూ.51వేల విరాళం అందించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, గౌడ సంఘం సభ్యులు పుండరికంను సన్మానించి అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాలజోన్: జిల్లా కో–ఆపరేటివ్ బ్యాంకులో బుధవారం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సహకార సంఘాల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, సందీప్‌రావు, నర్సింహారెడ్డి, బ్యాంకు మేనేజర్ మెయిన్ పాషా, ఫీల్డ్ ఆఫీసర్ రాకేశ్, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలు చెల్లించాలని నిరసన



గోదాము వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న హమాలీలు

జగిత్యాలరూరల్: జగిత్యాలలో పెంచిన హమాలీ చార్జీ రేట్లను జీవో విడుదల చేసి బకాయిలు వెంటనే చెల్లించాలని బుధవారం జగిత్యాల సివిల్ సప్‌లై గోదాముల వద్ద హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా హమాలీలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో హమాలీ రేట్లను పెంచుతామని ప్రకటించి పెంచలేదని, ప్రస్తుతం ప్రభుత్వం హమాలీ రేట్ల విషయంలో ఎలాంటి హామీ ఇవ్వలేదని, వెంటనే తమ రేట్లు పెంచి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో హమాలీ యూనియన్ అధ్యక్షుడు మల్లయ్య, హమాలీలు పాల్గొన్నారు.

ధర్మపురి: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సివిల్ సప్‌లై కార్మికులు బుధవారం నిరవధిక సమ్మె ప్రారంభించారు. ధర్మపురిలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలోని సివిల్ సప్‌లై గోదాం వద్ద కార్మికుల సమ్మెను చేపట్టారు. ప్రభుత్వం పెంచిన కూలీ రేట్లకు ప్రత్యేక జీవోను జారీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికుల సంఘం అధ్యక్షుడు మల్లయ్య, నర్సయ్య, సత్తయ్య, మల్లేశం, తిరుపతి పాల్గొన్నారు.

విజయోత్సవ ర్యాలీ



తిప్పన్నపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న మాల సంఘం నాయకులు

జగిత్యాలరూరల్: జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేటలో బీమ్ కోరెగావ్ విజయోత్సవ దినం పురస్కరించుకుని మాల సంఘం ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు.

ఆలయాలు సంస్కృతీ సంప్రదాయాలకు నిలయాలు



స్వామి వారిని దర్శించుకున్న సుజిత్‌రావు

మల్లాపూర్: ఆలయాలు మన సంస్కృతీసంప్రదాయాలకు నిలయాలని పీసీసీ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావు అన్నారు. మండలంలోని మొగిలిపేటలో శ్రీ వెంకటేశ్వర ఆలయంలో సోమవారం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని కోరారు. ఆలయ అభివృద్ధిపై చర్చించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎండీ.మహబూబ్ ఖాన్, సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





నర్సింహునిపేట, భూషణ్‌రావుపేట చర్చిల్లో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

పెగడపల్లి: మండలంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని పలు ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. క్రైస్తవులు చర్చిల్లో కేక్‌కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నర్సింహునిపేట వాయిస్ ఆఫ్ లవ్ చర్చిలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

కథలాపూర్: మండలంలోని భూషణరావుపేట, కథలాపూర్, తాండ్య్రాల గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.

మల్యాల: నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

రాయికల్: పట్టణంతో పాటు మండలంలోని 32 గ్రామాల్లో బుధవారం న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని దేవాలయలు భక్తులతో రద్దీగా మారాయి.

ఉత్తరవాడ ఆదర్శ రైతు సంక్షేమ సంఘం కార్యవర్గం

రాయికల్: మండలంలోని మహితాపూర్ గ్రామానికి చెందిన ఉత్తరవాడ ఆదర్శ రైతు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బేతి సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడిగా కొల్ల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డా.పాలడుగు లింగారెడ్డి, కోశాధికారిగా నాగిరెడ్డి రఘుపతిరెడ్డి, సహాయక కార్యదర్శిగా కొయ్యడి మైపాల్, కార్యవర్గ సభ్యులుగా కొల్ల నారాయణ, నెమిల్ల లింగారెడ్డి, నెమిల్ల గంగారెడ్డి, కొయ్యడి జల్పతిరెడ్డి, బేతి తిరుపతిరెడ్డి, నెమిల్ల స్వామిరెడ్డి, పడిగెల పెద్ద రెడ్డి, బేతి లింగారెడ్డిని ఎన్నుకున్నారు. సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి తెలిపారు.

రైతు సంఘం అధ్యక్షుడిగా శంకర్ రెడ్డి

జగిత్యాల అగ్రికల్చర్: జగిత్యాల రూరల్ మండలంలోని మోరపల్లి గోనె కాపు రైతు సంఘం అధ్యక్షుడిగా ఎడమల శంకర్ రెడ్డి బుధవారం ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షుడిగా దొంగ మోహన్ రెడ్డి, కార్యదర్శిగా కురుమ తిరుపతి రెడ్డి ఎన్నికయ్యారు.

ద్విశత పేరణి నృత్యోత్సవం కరపత్రాల ఆవిష్కరణ

మెట్‌పల్లి: భరతముని జయంతి సందర్భంగా ఫిబ్రవరి 2న పట్టణంలోని మీనాక్షి నృత్య కళా నిలయం ఆధ్వర్యంలో నిర్వహించే ద్విశత పేరణి నృత్యోత్సవం కరపత్రాలను బుధవారం స్థానిక అంబేడ్కర్ పార్కులో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోటగిరి వెంకటస్వామి, ఖుత్బొద్దీన్, బొక్కెనపల్లి నాగరాజు, ఆకుల ప్రవీణ్, మట్టెల గంగాధర్, నాట్య గురువు శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా మద్దతివ్వాలని ప్రచారం

ధర్మపురి: రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు ఇన్నారెడ్డి బుధవారం పట్టణంలో ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో టీచర్స్ ఎమ్మెల్సీ పోటీచేస్తున్నానని తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దత్తాత్రి, మ్యాన పవన్‌కుమార్, బండారి సతీశ్, శాందారికారి రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.